అధిక డబ్బులు వసూలు చేస్తే చర్యలు

జిరాక్స్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న ఆర్ఐ నివేధిత

కేశంపేట, ఫిబ్రవరి 20: కేశంపేట మండల కేంద్రంలోని జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు అధిక డబ్బులు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ మీర్ ఆజంఅలీ అన్నారు. కేశంపేట మండల కేంద్రంలోని జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు ఆదాయం, కులం, పుట్టిన, మరణ ధృవీకరణ, ఆర్‌వోఆర్, పహానీలకోసం వస్తున్న ప్రజల నుంచి అధిక డబ్బులు వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో గురువారం ఆర్ఐ నివేధిత జిరాక్స్ సెంటర్లను తనిఖీ చేశారు. నిర్వాహకులను తహసీల్దార్ కార్యాలయానికి పిలిచి ఇకపై ఎవరైనా అధిక డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వేసవిలో నీటికొరత తలెత్తనివ్వొద్దు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 : వేసవిలో నీటిసమస్య తలెత్తకుండా సరైన జాగ్రత్తలు పాటించాలని ఇబ్రహీంపట్నం ఎంపీడీవో వెంకటమ్మ అన్నారు. మండల పరిధిలోని ముకునూరు గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో తాగునీరు, వీధిదీపాలు, పారిశుధ్యంతో పాటు పలు అంశాలపై గ్రామంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల
అభివృద్ధికి సహకరించాలి

షాబాద్, ఫిబ్రవరి 20: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని షాబాద్ మండల విద్యా శాఖ అధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఆకృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మినీమిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఆకృతి ఫౌండేషన్ వారు డిజిటల్ ప్రాజెక్టర్లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, రోబోటిక్స్ విద్యలో పరిజ్ఞానాన్ని పెంపొందించే శిక్షణ, ఆంగ్ల లైబ్రరీ ఏర్పాటు కోసం ప్రతి పాఠశాలకు 200 పుస్తకాలు అందించారని అన్నారు. కార్యక్రమంలో ఆకృతి ప్రాజెక్టు అధికారులు అమర్‌నాథ్, శ్రీనూయాదవ్, పవిత్ర, భిక్షపతి, నవిత, కవిత, పవన్, సంతోశ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కృత్రిమ ఇసుక
తయారీదారుల రిమాండ్

కడ్తాల్, ఫిబ్రవరి 20: ఎలాంటి అనుమతులు లేకుండా కృత్రిమంగా ఇసుక తయారు చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించిన ఘటన కడ్తాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ముద్విన్ గ్రామ సమీపంలో గల వాగు నుండి మట్టిని తీసి, కృత్రిమ ఇసుకను తయారు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు, ఈ నెల 14న ముద్విన్ గ్రామంలో ఇసుక ఫిల్టర్లపై దాడులు చేయడం జరిగింది. దాడి చేసిన సమయంలో ఇసుక తయారు చేస్తున్న మహేశ్, శ్రీశైలం, శేఖర్, జంగయ్య పరారీ అయ్యారు. ఇసుక ఫిల్టర్ వద్ద ఇసుక తయారీకి ఉపయోగించిన ఒక జేసీబీ, ఐదు మోటర్లు, ఐదు స్టార్టర్ బాక్సులు, పది బోరు పైపులతోపాటు నాలుగు చొప్పున ఇసుక, మట్టి దిబ్బలను సీజ్ చేసి...కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గురువారం నమ్మదగిన సమాచారం మేరకు ముద్విన్ గ్రామంలో విచారిస్తుండగా, పరారీలో ఉన్న నలుగురిని పట్టుకొని అరెస్ట్ చేసి, అనంతరం వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కృత్రిమంగా ఇసుక తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

పెండ్లి కానుక అందజేత

వధువుకు పెండ్లి కానుకను అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, ఫిబ్రవరి 20: మండలంలో పేద కుటుంబాలకు చెందిన ఆడపడుచుల వివాహానికి ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ గురువారం పెండ్లి కానుకను అందజేశారు. మండల కేంద్రానికి చెందిన కానుగుల అలివేలు-నాగయ్య కుమార్తె విజయలక్ష్మి వివాహానికి, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తరపున మాజీ జడ్పీటీసీ పెండ్లి కూతురుకి రూ.21 వేలతోపాటు పట్టుచీరను అందజేశారు. అదే విధంగా కాస్గుబావి తండాకు చెందిన నేనావత్ అనిత-రాజు కుమార్తె ఝాన్సీ వివాహానికి దశరథ్‌నాయక్ రూ.21వేలు, పట్టుచీర అందజేయగా, బీఆర్ఎస్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్ రూ.25వేలు, మాజీ ఉప సర్పంచ్ శారదపాండూనాయక్ రూ.50వేలు, మాజీ వార్డు సభ్యుడు నేనావత్ లక్ష్మణ్‌నాయక్ రూ.75వేలు, బీఆర్ఎస్ నాయకుడు శంకర్‌నాయక్ రూ.5 వేలు, భీమన్‌నాయక్ రూ.4వేలు, శ్రీనూనాయక్ వెయ్యి అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, బీఆర్ఎస్ కడ్తాల్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు లాయక్‌అలీ, హెచ్‌ఆర్.మహేశ్, దాసు, కిషన్, శ్రీకాంత్, వెంకటేశ్, శ్రీశైలం, కృష్ణ, రతన్, సక్రు, వినోద్, రవి, నరేశ్, నగేశ్ పాల్గొన్నారు.

మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి

డీఆర్‌డీఏ పీడీ శ్రీలత

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ శ్రీలత

కేశంపేట, ఫిబ్రవరి 20: మహిళలు ఆరోగ్యంగా ఉంటే ప్రతి కుటుంబ ఆరోగ్యం పదిలంగా ఉంటుందని డీఆర్‌డీఏ పీడీ శ్రీలత అన్నారు. కేశంపేట మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా సంఘాల అధ్యక్షురాలు, బుక్ కీపర్ల సమావేశంలో ఆహారం, ఆరోగ్యం, పౌష్టికాహారం, వాష్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యమనే నానుడిని గుర్తించి పోషకాలుగల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతినిత్యం పప్పు దినుసులు, పాలు, పండ్లు, గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని, తక్కువ మోతాదులో అవసరమైనప్పుడు మాత్రమే మాంసం తీసుకోవాలన్నారు. రక్తహీనతతో బాధపడేవారు బెల్లం, పల్లి, నువ్వుల పట్టీలు తీసుకోవాలని, వంట చేసే పద్ధతిలో పోషకాలు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుందన్నారు. సమావేశంలో డీఆర్‌డీఏ డీపీఎం ఐబీ స్వర్ణలత, ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఏపీఎం భగవంతు, సమాఖ్య కార్యదర్శి సుగుణమ్మ, కోశాధికారి గీత, సీసీలు జంగయ్య, రామచంద్రయ్య, యాదయ్య, మల్లేశ్, తిరుపతమ్మ, ఆయా గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షురాళ్లు, వీఓఏలు పాల్గొన్నారు.

నర్సరీలను పరిశీలించిన డీఆర్డీఏ పీడీ శ్రీలత

కేశంపేట : మండలంలోని బొదునంపల్లి, చౌలపల్లి నర్సరీలను డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత గురువారం పరిశీలించారు. గ్రామాల్లోని నర్సరీలను వనమహోత్సవంలో నాటేందుకు స్థానిక అధికారులు సిద్ధం చేయాలన్నారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద చేపట్టిన ఫార్మేషన్ రోడ్డు పనులను పరిశీలించి ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. పనులు చేస్తున్న సమయంలో తాగునీటి వసతితోపాటు ప్రథమ చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీచరణ్‌గౌతమ్, జిల్లా పాంటేషన్ మేనేజర్ సంధ్య, ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీవో కిష్టయ్య, ఏపీవో అజిత్, టీఏ నిలకంఠబాబు, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్

వ్యక్తిగత శుభ్రతను పాటించాలి

షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 20: విద్యార్థినులు చదువుతో పాటు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ అన్నారు. షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానలో కొనసాగుతున్న కంటి పరీక్ష కార్యక్రమంలో గురువారం విద్యార్థినులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు వ్యక్తిగత శుభ్రతను పాటించడం ద్వారా ఎలాంటి వ్యాధులు వ్యాపించవన్నారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదే విధంగా పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు

బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

కేశంపేట, ఫిబ్రవరి 20: మండల కేంద్రంలో వెలిసిన దవళగిరి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బండలాగుడు పోటీలను గురువారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వేర్వేరుగా ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ కొత్తపేట చైర్మన్ జగదీశ్‌గౌడ్, వైస్ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు తలసాని వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్యచారి, బీఆర్ఎస్ నాయకులు శేఖర్‌పంతులు, మురళీమోహన్, రాఘవేందర్, శ్రీశైలం, గణేశ్, శేఖర్, శంకర్, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

పోటీల్లో విజేతలు వీరే..

పోటీలో ప్రథమ స్థానంలో బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌కు చెందిన ప్రసన్నరెడ్డి ఎద్దులు నిలవగా, ద్వితీయ స్థానంలో నంద్యాల జిల్లా గంపరమానుదిన్నె గ్రామానికి చెందిన భూపాల్‌రెడ్డి ఎద్దులు, తృతీయ స్థానంలో పల్నాడు జిల్లా ఇనిమెట్ల గ్రామానికి చెందిన కటకం వెంకటేశ్వర్లు ఎద్దులు గెలుపొందాయి. పోటీల్లో విజేతలకు దాతల సహకారంతో నగదు పురస్కారాలను అందజేశారు.

మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలి

మక్తమాదారం నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో సుజాత

కడ్తాల్, ఫిబ్రవరి 20: మండలంలోని మక్తమాదారం గ్రామంలో నర్సరీని ఎంపీడీవో సుజాత సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీలో మొక్కల పెంపకానికి జరుగుతున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నర్సరీల్లో కలుపు మొక్కలు పెరగకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

కడ్తాల్ మండల పంచాయతీ అధికారిగా లాలయ్య

బాధ్యతలు స్వీకరించిన లాలయ్య

కడ్తాల్, ఫిబ్రవరి 20: మండల పరిధిలోని మండల పంచాయతీ అధికారిగా (ఏంపీవో)గా లాలయ్య నియమితులయ్యారు. మండలంలో ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న విజయ్‌కుమార్‌పాల్ బదిలీపై కొందుర్గు మండలానికి వెళ్లగా, అక్కడి నుండి లాలయ్య కడ్తాల్ మండలానికి వచ్చారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

కొందుర్గులో పోలీసుల తనిఖీలు

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

కొందుర్గు, ఫిబ్రవరి 20: కొందుర్గు మండల కేంద్రంలో పోలీసుల వ్యాపార సముదాయాలతోపాటు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసిన షాద్‌నగర్ రూరల్ సీఐ నర్సయ్య మాట్లాడుతూ.. ఎవరైనా నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కిరాణ దుకాణాల్లో గుట్కా విక్రయించినా, మద్యం నిల్వ చేసి విక్రయించినా చర్యలు తప్పవన్నారు. దాదాపు రూ.60వేల విలువగల మద్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఎలాంటి పత్రాలు లేకుండా తిరుగుతున్న 10వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరిగిందన్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఆరుగురిపై కేసు నమోదు చేశామన్నారు. మైనింగ్ అనుమతులు లేకుండా ఇసుక, మట్టిని తరలిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రవీంద్రనాయక్, రామచందర్, శ్రీకాంత్, బాలస్వామి, శివారెడ్డి, ఏఎస్ఐ సక్రినాయక్, తదితరులు పాల్గొన్నారు.

శాలివాహన సంఘం
రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శివకుమార్

మొయినాబాద్, ఫిబ్రవరి 20 : శాలివాహన సంఘం(కుమ్మరి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శివకుమార్‌ను నియమించారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామానికి చెందిన కుమ్మరి శివకుమార్‌ను రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర కమిటీ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కుమ్మరుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో కుమ్మరులకు ఉపాధి లేకుండా పోయిందని చెప్పారు.

41వ రోజుకు చేరిన భూ బాధితుల దీక్షలు

దీక్షలో పాల్గొన్న భూ బాధితులు

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 20 : శంకర్‌పల్లి మండలం కొండకల్ తండా శివారులోని లంబాడ గిరిజన ప్రజలు తమకు సంబంధించిన 80 ఎకరాల బిలాదాఖాల భూముల ఆక్రమణలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 41వ రోజుకు చేరాయి. గురువారం దీక్షలో పాల్గొన్న భూ బాధితులు మాట్లాడుతూ.. తమకు సంబంధించిన 80 ఎకరాల బిలాదాఖల భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని, అవి తమకు తిరిగి అప్పగించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. దీక్షలో రాంరెడ్డి, నవాజ్, నహీం ఖాన్, అశోక్, ప్రశాంత్, నవీన్‌రెడ్డి, రవి, శంకర్, బాబు, బాలు, శంకరమ్మ, రెడ్యా లక్ష్మణ్, గోపాల్, చందర్, మోహన్, లక్ష్మణ్, గోమా, బాల్‌రాజు, సుధాకర్, నర్సింహా చారి, మల్లేశ్, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజు పాల్గొన్నారు.

50 శాతం రిజర్వేషన్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 20 : స్థానిక సంస్థ ల్లో 50 శాతం రిజర్వేషన్ కోసం ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు అన్నారు. గురువా రం నాగోల్‌లోని ఎస్ఏ డాంగే భవన్‌లో బీసీ హక్కుల సాధన సమితి సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఇంతకుముందు జరిగిన కులగణన సర్వేలో పాల్గొననివారు ఇప్పు డు ప్రభుత్వం చేపట్టిన సర్వేలో పాల్గొని తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, బీసీల జనాభాను తక్కువ చేసి చూపించినట్టుగా వస్తున్న ఆరోపణలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. బీసీ హక్కు ల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యద ర్శి బొడ్డుపల్లి కృష్ణ మాట్లాడుతూ .. రాష్ట్రంలో ఈనెల 28 వరకు జరుగుతున్న కులగణనలో బీసీ హక్కుల సా ధన సమితి సభ్యులు ప్రత్యేక సర్వేలో నమో దు చేసుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధ న సమితి నాయకుడు నరసింహ పాల్గొన్నారు

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 20 : చేవెళ్ల మండల పరిధి కుమ్మెర గ్రామంలో ప్రభుత్వ నిధులు రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం మాజీ ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూలూరి శశికళ పాండుగౌడ్, మాజీ ఉప సర్పంచ్ శంకర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి కరుణాకర్, గ్రామస్తులు వీరేశం తదితరులు పాల్గొన్నారు.

కుమ్మెరలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మాజీ ప్రజా ప్రతినిధులు

బాధిత కుటుంబానికి
ఆర్థిక సాయం

కేశంపేట, ఫిబ్రవరి 20: ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన మహిళ కుటుంబానికి పలువురు నేతలు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. వివరాల్లోకి వెలితే.. కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంజాయి జంగమ్మ బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల రూ.5వేలు, భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు రమణగౌడ్ రూ.5వేలు, గ్రామానికి చెందిన పవన్‌కుమార్‌రెడ్డి రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గంజాయి దశరథం, ఆంజనేయులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న
వ్యక్తి అరెస్ట్

ఆదిబట్ల, ఫిబ్రవరి 20: గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి అతడి నుంచి గంజాయితో పాటు ఓ కారు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్న ఘటన గురువారం రాగన్నగూడ లో చోటు చేసుకుంది. ఆదిబట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా, బల్మూర్ మండలం, అచ్చంపేట్ గ్రామానికి చెందిన మహమ్మద్ సమీర్ తన కారులో 1.2 కిలోల గంజాయిని తరలిస్తుండటంతో పక్కా సమాచారం అందుకున్న ఆదిబట్ల పోలీసులు తనిఖీ చేశారు. వాహనాల తనిఖీలు చేస్తుండగా మహ్మద్ సమీర్ నుంచి 1.2 కిలోల గంజాయి, ఓ స్విఫ్ట్ కారు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో వివిధ పోలీస్‌స్టేషన్‌లో ఆస్తి తగాదాలనేరాల్లో పాల్గొన్నాడని, గతంలో మరో గంజాయి కేసులో నిందితుడుగా అతడిపై కేసులు ఉన్నాయని అన్నారు. అతడిపై కేసు నమోదు చేశామని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో
వ్యక్తి మృతి

కడ్తాల్, ఫిబ్రవరి 20: రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కడ్తాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ వరప్రసాద్ వివరాల ప్రకారం.. గుర్తు తెలియని ఓ వ్యక్తి (50) గురువారం రాత్రి కందుకూర్ నుంచి కడ్తాల్ వైపు నడుచుకుంటూ వస్తున్నాడు. అదే సమయంలో నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం బండోనిపల్లి గ్రామానికి చెందిన చీమర్ల జగన్ బైక్‌పై హైదరాబాద్ నుంచి కడ్తాల్ వైపు వస్తుండగా, నడుచుకుంటూ వస్తున్న వ్యక్తిని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలవ్వగా ఘటన స్థలంలోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను సేకరించారు. గాయపడిన జగన్‌ను చికిత్స నిమిత్తం అంబులైన్స్‌లో దవఖానకు తరలించారు. మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వీర రాఘవరెడ్డిని విచారించిన పోలీసులు

నేడు రిమాండ్‌కు తరలింపు

మొయినాబాద్, ఫిబ్రవరి20: చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు సీఎస్ రంగరాజన్‌పై దాడి చేసిన రామరాజ్యం వ్యవస్థాపకుడు వీరా రాఘవరెడ్డిని దాడి కేసులో ప్రధాన నిందితుడుగా నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు రిమాండ్‌లో ఉన్న వీర రాఘవరెడ్డిని విచారణ నిమిత్తం పోలీస్ కస్టడికి ఇవ్వాలని కోర్టు అనుమతి కోరడంతో ఇందుకు 3 రోజుల పాటు పోలీస్ కస్టడికి ఇస్తూ అనుమతించింది. కస్టడికి తీసుకున్న మొయినాబాద్ పోలీసులు ఈ నెల 18, 19 తేదీల్లో సీఐ పవన్‌కుమార్‌రెడ్డి విచారించగా రంగరాజన్‌పై దాడికి దారి తీసిన పరిస్థితుల గురించి, ఆలయాల అర్చకులను ఎందుకు ఎంచుకున్నారనే అంశాల గురించి పోలీసుల విచారణలో వీరారాఘవరెడ్డి వెల్లడించారు. మూడవ రోజు రాజేంద్రనగర్‌లోని డిప్యూటీ కమిషనర్ పోలీసు కార్యాలయంలో డీసీపీ శ్రీనివాస్ సమక్షంలో వీరరాఘవరెడ్డిని విచారించడానికి మొయినాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి గురువారం డీసీపీ కార్యాలయానికి తరలించారు. అక్కడ సాయంత్రం వరకు పోలీసులు విచారించారు. అదే విధంగా దాడికి ముందు ఈ నెల 6వ తేదీన హైదరాబాద్‌లోని యాప్రాల్‌లో తన నివాసంలో సమావేశం అయిన విషయాన్ని వీరరాఘవరెడ్డి పోలీసులకు చెప్పడంతో గురువారం తన నివాసం యాప్రాల్‌కు తీసుకెళ్లారు. సమావేశానికి సంబంధించిన విషయాలు.. ఎలాంటి అంశాల మీద సమావేశంలో చర్చించుకుని చిలుకూరు బాలాజీ ఆలయానికి వచ్చారనే విషయాలను వీరారాఘవరెడ్డి ద్వారా తెలుసుకున్నారు. అనంతరం మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. నేడు మళ్లీ రిమాండ్‌కు పంపడానికి పోలీసులు ఏర్పాట్లు చేసుకున్నారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చేనేత కార్మికుల సమస్యలపై హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ శాఖ కమిషనర్ శైలజారామయ్యర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ సీతారాములు తదితరులు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 20: చేనేత కార్మికులకు కనీస వేతనాల అమలు, రుణమాఫీ, నగదు బదిలీ, త్రిఫ్ట్ పథకంలో చేనేత కార్మికుల డిపాజిట్ పెంచుట ..తదితర అంశాలపై గురువారం హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్‌కు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ఆధ్వర్యంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నేతన్నలు చేసిన కష్టానికి తగిన ప్రతిఫలం పొందలేక ఆర్థికపరమైన ఇబ్బందుల్లో కూరుకుపోయారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా చేనేత కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన మాదిరి గా సబ్సిడీ కింద నగదు బదిలీ పథకం ద్వారా కార్మికుడికి రూ.2వేలు, అనుబంధ కార్మికులకు రూ. 500 నుంచి రూ. 600 అందజేయాలని కోరారు. చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపజేయడంతోపాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు వనం శాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, సలహాదారుడు కూరపాటి రమేశ్, కార్యదర్శి నరహరి, కమిటీ సభ్యులు గుండు వెంకటనర్సు, గుర్రం నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

కూతురు ఫిర్యాదు.. తండ్రిపై పోక్సో కేసు

లైంగికవేధింపులకు పాల్పడుతున్న కన్నతండ్రి ఎవ్వరికైనా చెబితే నిన్ను, మీ అమ్మను చంపేస్తానని బెదిరింపు.. పోలీసులకు ఫిర్యాదు చేసిన కూతురు.. తండ్రిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు

ఆదిబట్ల, ఫిబ్రవరి 20: కన్నతండ్రే కాలయముడిగా మారాడు. కామంతో కళ్లు మూసుకుపోవడంతో కన్న కూతురుపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవ్వరికైన చెబితే నిన్ను మీ అమ్మను చంపేస్తానని బెదిరింపులకు దిగాడు. దీంతో తన తండ్రి వేధింపులు భరించలేని ఓ కన్న కూతురు తన తండ్రి నుంచి నన్ను మా అమ్మను కాపాడాలని తన తండ్రిపై కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆశ్రయించింది. దీంతో పోలీసులు తన తండ్రిపై పోక్సో కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు. ఆదిబట్ల సీఐ. రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని సైదాబాద్ పోల